గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
Gtv GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక





హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 235, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 03 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం.. మొస్సాద్ సమీపంలో భారీ గుంత..!

ఇజ్రాయెల్ లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది.



ఇజ్రాయెల్ లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి.గత రాత్రి వందలకొద్దీ మిగతా 2లో

## అది చిన్నపిల్లల కొట్లాట

ఇరాన్- ఇజ్రాయెల్‌ల యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మంగళవారం రాత్రి భీకర దాడులు చేసింది.



ఇరాన్- ఇజ్రాయెల్‌ల యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మంగళవారం రాత్రి భీకర దాడులు చేసింది. ఈనేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దాడులు ఇద్దరు చిన్నపిల్లల మధ్య కొట్లాటలా ఉందని అభివర్ణించారు.అలాగే మధ్యప్రాచ్యంలో జరిగే సంఘటనలపై యూఎస్ మరింత లోతుగా జోక్యం చేసుకుంటుందని వెల్లడించారు. మిగతా 2లో

## ఎంఎస్ఎంఈ పాలసీలో బీసీలకు సబ్సిడీలు



- మార్పుచేర్పులకు మంత్రి పొన్నం మేథోమథన సదస్సు
- ఇతర వర్గాలకు ఇచ్చినట్లే బీసీలకూ ప్రయోజనాలు కల్పించాలని సూచనలు
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ – 2024 పాల సీలో ఇతర వర్గాలకు ఇ చ్చిన మాదిరిగా బీసీల కూ ప్రయోజనాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ– 2024 పాల సీలో ఇతర వర్గాలకు ఇ చ్చిన మాదిరిగా బీసీల కూ ప్రయోజనాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో మంగళవారం సెక్రటేరియట్ మిగతా 2లో

## అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి

అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష

ఇదే ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా అయ్యే అవకాశం వచ్చిందన్న సీఎం

ఈ క్షేత్రం ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్ష



హైదరాబాద్: హైదరాబాద్‌లోని దుండిగల్‌లో గల అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించానని, ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యే అవకాశం వచ్చిందన్నారు. ఈ ఆశ్రమం బాగా అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకున్న గొప్ప నిర్ణయమన్నారు. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## గాంధీజీ జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ నివాళి




- మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బాపూజీకి ఘనంగా నివాళులర్పిస్తూ ఎక్స్ వేదికగా వ్యాఖ్యలు చేశారు.
- సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు.

అమరావతి: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బాపూజీకి ఘనంగా నివాళులర్పిస్తూ ఎక్స్ వేదికగా వ్యాఖ్యలు చేశారు. సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన మిగతా 2లో

## పరిపాలన కుప్పకూల్చి.. దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు

నాలుగు నెలల్లోనే చంద్రబాబు సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని.. బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో కూడా ఉన్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

బుధవారం ఆయన పార్టీ అనుబంధ విభాగాల నేతలతో సమావేశమయ్యారు.

రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.



తాడేపల్లి: నాలుగు నెలల్లోనే చంద్రబాబు సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని.. బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో కూడా ఉన్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పార్టీ అనుబంధ విభాగాల నేతలతో సమావేశమయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

## తిరుమల లడ్డూపై రాజకీయం వద్దు




- విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుట ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిరసన
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుట నిరసనకు దిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 4200 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకొని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

## మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

చీపురుపట్టిన ప్రధాని..
పాఠశాల విద్యార్థులతో కలిసి మోదీ స్వచ్ఛభారత్

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళు లర్పించారు.

బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు.





ఢిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళు లర్పించారు.బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం మిగతా 2లో

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు




- కాల్ మనీ వేధింపులపై కఠిన చర్యలు
- వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హెూంమంత్రి అనిత హెచ్చరించారు.
- ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు.

అమరావతి: వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హెూంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో

## ముదురుతున్న వివాదం..

### కొండా సురేఖకు లీగల్ నోటీసులు పంపిన కేటీఆర్

హీరోయిన్లను ఉద్దేశిస్తూ కేటీఆర్ పై కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు

తన గౌరవానికి భంగం కలిగించేలా సురేఖ అబద్ధాలు మాట్లాడారన్న కేటీఆర్

క్షమాపణ చెప్పకపోతే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరిక



హైదరాబాద్: హీరోయిన్లను ఉద్దేశిస్తూ తనపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనకు ఏ మాత్రం సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్ తో పాటు, ఇతర అంశాలపై కొండా సురేఖ అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గౌరవానికి భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. సాక్ష్యాలు లేకుండా అసత్యాలు మాట్లాడారని దుయ్యబట్టారు. గతంలో కూడా తన గురించి ఆమె ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని... ఆ వ్యాఖ్యలపై ఏప్రిల్ లో నోటీసులు పంపించానని కేటీఆర్ చెప్పారు. చట్ట పరంగా తాను స్పందించకుంటే... ఆమె చేసిన వ్యాఖ్యలు నిజమని ప్రజలు భావించే ప్రమాదం ఉందని అన్నారు. తనకు కొండా సురేఖ క్షమాపణలు చెప్పాలని... లేకపోతే పరువునష్టం దావాతో పాటు క్రిమినల్ కేసులు వేస్తానని హెచ్చరించారు. కేటీఆర్ వల్ల కొందరు హీరోయిన్లు ఇబ్బంది పడ్డారని... కొందరు త్వరగా పెళ్లి చేసుకుని, ఇండస్ట్రీ నుంచి తప్పుకున్నారని కొండా సురేఖ అన్నారు. నాగార్జున కుటుంబంలో చోటుచేసుకున్న పరిణామాలకు... సమంత, నాగచైతన్య విడిపోవడానికి కూడా కేటీఆరే కారణమని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు.

## బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లల్లో ఆనందం చూడు



- బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లలో ఆనందం చూడాలంటూ ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి ని ఉద్దేశించి మాజీ మంత్రి రోజా హాట్ కామెంట్స్ చేశారు.
- కూటమి ప్రభుత్వంపై ఆమె మరోసారి ఫైర్ అయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వ్యాఖ్యలను కూడా పురందేశ్వరి తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.

బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లలో ఆనందం చూడాలంటూ ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి ని ఉద్దేశించి మాజీ మంత్రి రోజా హాట్ కామెంట్స్ చేశారు.ఇవాళ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై ఆమె మరోసారి ఫైర్ అయ్యారు. మిగతా 2లో

## గాంధీజీ జయంతి సందర్భంగా మంత్రి లోకేష్ నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు. స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే మన కర్తవ్యం కావాలన్నారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు.కాగా రెండు రోజుల క్రితం 'క్లీన్ అండ్ గ్రీన్'లో భాగంగా మంగళగిరిలో పరిసరాల పరిశుభ్రతకు మంత్రి నారా లోకేష్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరిలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ పనులను ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తానని లోకేష్ తెలిపారు.కార్మికులను నియమించి గడ్డి తొలగింపు పనులకు మంత్రి లోకేష్ చర్యలు తీసుకున్నారు. సొంతంగా 5 గడ్డి తొలగింపు మిషన్ల కొనుగోలుతో పాటు ప్రతి నెలా కార్మికులకు జీతాలు చెల్లించనున్నారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో నియోజకవర్గంలో రోడ్లకు ఇరువైపులా గడ్డి, పిచ్చిమొక్కల తొలగింపు పనులు వేగంగా జరుగుతున్నాయి. మంత్రి చూపిస్తున్న చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా వరద బాధితుల కోసం విరాళాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. బాధితులను ఆదుకునేందుకు మరికొంతమంది ప్రముఖులు ముందుకొచ్చారు. సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రముఖులు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ (ఐసీఎమ్ఏ) ప్రతినిధులు రూ.50 లక్షల విరాళం అందజేశారు.అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ సఫీ నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్ స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7,86,000 విరాళంగా అందజేశారు. తెనాలి పిడపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1,21,000 విరాళం అందించారు. అలాగే మచిలీపట్నంకు చెందిన ఎమ్.ధనలక్ష్మి రూ.లక్ష విరాళం, అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10 వేలు విరాళం ఇచ్చారు. కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.కొద్దిరోజుల క్రితం గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116 , అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య రూ.5 లక్షలు, నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్.దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి.సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేతృత్వంలో ప్రజలు, వివిధ సంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.2,95,000, నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధి జయకుమార్ రూ.2,50,000, మదనపల్లెకు చెందిన గోల్డెన్ వాలీ ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ ఎన్.వి రమణారెడ్డి, కట్టా దొరస్వామి నాయుడు రూ.2 లక్షలు, అనంతపురానికి చెందిన వి.సురేష్ నాయుడు లక్ష రూపాయలు, బీజేపీ మజ్దూర్ విభాగం నాయకుడు నాగేశ్వరరావు రూ.10వేలు అందజేశారు. కాగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకు తమవంతు సాయం అందించిన వారికి మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు



వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు.వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.కాల్ మనీ వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మతల్లిని దర్శించుకుని, దసర ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏలూరు కాల్ మనీ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందిస్తూ ఏలూరు ఎస్పీతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నానన్నారు. కిస్తీలకు ముందే వడ్డీకోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వసూళ్ల పేరుతో మహిళలను బెదిరించి, వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారే టార్గెట్ గా జరిగే వడ్డీ వ్యాపారాలను సీరియస్ గా తీసుకుంటామని స్పష్టం చేశారు

## అది చిన్నపిల్లల కొట్లాట

'ఇది నిజంగా చెడు విషయం. కానీ, వారు ఆ యుద్ధ ప్రక్రియను పూర్తిచేయాలి. ఇద్దరు చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో కొట్లాడుకుంటున్నట్లు ఉంది. ఆ ప్రాంతాల్లో ఏం జరుగుతుందో మేము చూస్తున్నాం. ఇది భయంకరమైన యుద్ధం. ప్రస్తుతం ఆ ప్రాంతాల్లో ఏం జరుగుతుందో మీకు తెలుసు. ఇది ఎక్కడ ఆగుతుందో మీకు తెలుసా? ఇజ్రాయెల్ దళాలు 200 రాకెట్లను కూల్చేశారు. కానీ, ఇది సరైన పద్ధతి కాదు. ప్రతిఒక్కరూ జీవించాలి. కాబట్టి ఈ అంశంపై అమెరికా మరింత దృష్టిపెట్టాల్సి ఉంది' అని పేర్కొన్నారు.

### మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా..

ఇదిలాఉండగా.. తాను చాలాకాలంగా మూడో ప్రపంచ యుద్ధం గురించి ప్రస్తావిస్తున్నానని, తన అంచనాలు ఎప్పుడూ నిజమవుతాయని ఈసందర్భంగా ట్రంప్ పేర్కొన్నారు. తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మధ్యప్రాచ్యంలో ఎటువంటి యుద్ధాలు జరగలేదన్నారు. ఇక, ప్రస్తుత అధ్యక్షులు, ఉపాధ్యక్షులు అసమర్థులని ఆయన విమర్శించారు. వారు యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ ఆర్థికసాయం అందిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఘర్షణలను మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

## తిరుమల లడ్డూపై రాజకీయం వద్దు

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుట నిరసనకు దిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 4200 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకొని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.షర్మిల విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద రోడ్డుపై బైఠాయించి కార్మికులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల ఆత్మగౌరవం, సేవ్ వైజాగ్ ప్లాంట్ అన్న నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ తొలగించిన 4200 మంది విశాఖ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.విశాఖ స్టీల్ ప్లాంట్ 32 మంది బలిదానాలతో ఏర్పడిందని, అలాంటి సంస్థను ప్రైవేటీకరణ చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటీకరణ ఆపకుంటే ప్రజా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తమన్నారు. ఎన్డీఏ కూటమిలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడాలన్నారు.తిరుమల లడ్డూ కల్తీ వివాదంలో సుప్రీంకోర్టు తీరు చూస్తే విచారణకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని సిట్ సరిపోదని..కేంద్ర దర్యాప్తు అవసరమని భావిస్తున్నట్లుగా ఉందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్.షర్మిల వ్యాఖ్యానించారు.మీడియాతో మాట్లాడిన షర్మిల లడ్డూ కల్తీ విషయం వెలుగుచూడగానే దీనిపై సీబీఐ విచారణ జరుపాలని అందరికంటే ముందు కేంద్రానికి కాంగ్రెస్ పార్టీనే లేఖ రాసిందన్నారు. గవర్నర్ ను కలిసి ఇందుకోసం చొరవ తీసుకోవాలని కోరామని, అలాగే లడ్డూ కల్తీ విషయాన్ని సుమోటోగా తీసుకుని విచారణ చేయాలని సీజేఐకి కాంగ్రెస్ లేఖ రాసిందని గుర్తు చేశారు. సీబీఐ దర్యాప్తు జరుపాలన్న కాంగ్రెస్ వాదనతో సుప్రీంకోర్టు ఏకీభవించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. సీబీఐ దర్యాప్తు కోసం పోరాడిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు.అయితే లడ్డూ కల్తీ అంశంపై రాజకీయం చేయవద్దని, మతం రంగు పులుమొద్దని చంద్రబాబు, పవన్ కల్యాణ్, జగన్మోహన్ రెడ్డికి కాంగ్రెస్ ముందే చెప్పిందని, కాని ఒకరు శాంతి పూజలని..మరొకరు ప్రాయశ్చిత్తం దీక్షలని..ఇంకొకరు ప్రక్షాళన పూజలంటూ రాజకీయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ చెప్పినట్లుగానే లడ్డూ కల్తీ అంశాన్ని రాజకీయం చేయెద్దంటూ సుప్రీం కోర్టు కూడా చెప్పడం సంతోషకరమన్నారు. లడ్డూ విషయాన్ని రాజకీయం చేయొద్దని చంద్రబాబు, పవన్, జగన్ కు మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానని షర్మిల స్పష్టం చేశారు.

## బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లల్లో ఆనందం చూడు

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వ్యాఖ్యలను కూడా పురందేశ్వరి తప్పదోవ పట్టించారని ఆరోపించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించిందని గుర్తు చేశారు. ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడినట్లుగా ఆధారాలు ఉన్నాయా అని కోర్టు అడగ్గా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం లేదని ఎద్దేవా చేశారు. కల్తీ జరగనప్పుడు ఎందుకు బహిరంగ ప్రకటన చేశారంటూ ప్రశ్నించగా సీఎం చంద్రబాబు కోర్టుకు అడ్డంగా దొరికిపోయారని ఆరోపించారు. బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లల్లో చూడాలని రోజా, పురందేశ్వరిపై ఫైర్ అయ్యారు.కాగా, శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలో సీఎం చంద్రబాబు కు వచ్చిన సమాచారం మేరకే ప్రకటన చేశారని ఇటీవల ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి కామెంట్ చేశారు. నెయ్యి కల్తీపై అధికారులతో పూర్తిగా సమీక్ష నిర్వహించాకే తిరుమల లడ్డూ విషయంపై సీఎం మీడియాతో మాట్లాడి ఉంటారని అన్నారు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయనే విషయాలను కోర్టు కూడా పరిగణలోకి తీసుకుంటుందని ఆమె కామెంట్ చేశారు.

# ప్రాయశ్చిత్త దీక్ష విరమించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



తిరుమల: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, దర్శకుడు త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు.అనంతరం ప్రాయశ్చిత్త దీక్షను విరమించారు. గొల్ల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. తితిదే అధికారులు పవన్‌కు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత ఆయన తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వెళ్లి పరిశీలించారు. తిరుమల లడ్డూ కల్తీ నేపథ్యంలో పవన్ ఇటీవల ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు దీన్ని కొనసాగించారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి మంగళవారం సాయంత్రం తిరుపతి చేరుకున్న ఆయన.. అలిపిరి మెట్లమార్గం నుంచి కాలినడకన తిరుమలకు వచ్చారు.

### వారాహి డిక్లరేషన్ బుక్‌తో పవన్

శ్రీవారి దర్శనానంతరం పవన్ కల్యాణ్ వారాహి డిక్లరేషన్ బుక్‌తో వెలుపలకు వచ్చారు. చేతిలో ఎర్ర పుస్తకం ఉండటంతో భక్తులు ఆసక్తిగా గమనించారు. కాలినడక సమయంలోనే ఆయన తన వెంట డిక్లరేషన్ పుస్తకం తీసుకువచ్చారు. దర్శనానికి వెళ్లిన సమయంలో వెంట తీసుకెళ్లారు.తిరుమలలో స్వామివారి మహాప్రసాదంగా భావించే లడ్డూ కల్తీ అయిందన్న వార్తలు ఏ స్థాయిలో సంచలనం సృష్టించాయో తెలిసిందే. తప్పైపోయిందని, తమను క్షమించాలని స్వామివారిని కోరుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సెప్టెంబర్ 22న ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు.ఉమ్మడి గుంటూరు జిల్లా నంబూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ దీక్ష చేపట్టిన పవన్.. 11 రోజుల తర్వాత తిరుమలలో దీక్షను విరమించారు.నిన్న సాయంత్రం రేణిగుంట ఎయిర్ పోర్ట్ నుంచి తిరుమలకు చేరుకున్న పవన్ కల్యాణ్.. కాలినడకన మెట్లమార్గంలో కొండపైకి వెళ్లారు. తన కుమార్తెలు ఆద్య, పొలెనా అంజన, డైరెక్టర్ త్రివిక్రమ్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు పవన్ కల్యాణ్. అనంతరం గొల్లమండపంలో పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం చేశారు. టీటీడీ అధికారులు పవన్ కు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం తరిగొండ వెంగమాంబ సత్రానికి వెళ్లిన ఆయన.. అక్కడ అన్నదాన ఏర్పాట్లను, ఆహార నాణ్యతను పరిశీలించారు.కాగా.. పవన్ ఎక్కడికి వెళ్లినా ఆయన వెంటే త్రివిక్రమ్ ఉంటారన్న విషయం తెలిసిందే. ఆయన తిరుమలకు వెళ్లింది మొదలు.. ఇప్పటి వరకూ ఎక్కడా త్రివిక్రమ్ కెమెరాకు కనిపించలేదు. కానీ.. పవన్ తో కలిసి స్వామివారిని దర్శనం చేసుకున్నారని తెలుస్తోంది.తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. ఇవాళ తిరుమల స్వామివారిని దర్శించుకున్న ఆయన.. దీక్షను విరమించారు. శ్రీవారి సేవలో పాల్గొన్న ఆయనకు గొల్ల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేశారు. జనసేనానికి టీటీడీ అధికారులు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా, పవన్ తన ఇద్దరు కుమార్తెలు ఆద్య, పొలెనా అంజనతో పాటు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి స్వామివారి సేవలో పాల్గొనడం జరిగింది. స్వామివారి దర్శనానంతరం డిప్యూటీ సీఎం తరిగొండ వెంగమాంబ అన్నదాన సత్రానికి వెళ్లి పరిశీలించారు. ఇక శ్రీవారి దర్శనం తర్వాత బయటకు వచ్చిన పవన్ చేతిలో వారాహి డిక్లరేషన్ బుక్ కనిపించింది. దర్శనానికి వెళ్లిన సమయంలో తన వెంట ఈ డిక్లరేషన్ పుస్తకం తీసుకెళ్లారు.

# పరిపాలన కుప్పకూల్చి.. దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు

చంద్రబాబు దుష్ట రాజకీయాలపై మండిపడ్డారు. "సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు. స్కూళ్లు, చదువులు, విద్యాదీవెన, వసతి దీవెన పోయాయి. అమ్మ ఒడి, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ పోయాయి. డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ పోయింది. రైతు భరోసా, వ్యవసాయం కూడా పోయింది. ఇలా అన్ని అంశాల్లో పరిపాలన కుప్పకూలింది. విద్య, వైద్య-ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం తిరోగమనంలో ఉంది. రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోంది. తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడంలేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు" వైఎస్ జగన్ నిలదీశారు."విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేకపోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి. తమకు నచ్చినవారికి మాత్రమే ఇస్తున్నారు. పరిపాలన ఇంత ఘోరంగా ఉంది. అందుకనే ప్రజలను డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెర మీదకి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. వీళ్ల చేసిన పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు.

### వైఎస్సార్‌సీపీ వ్యవస్థలోకి వాళ్లు కూడా..

"పార్టీ బాగుంటేనే మనం అంతా బాగుంటాం. పార్టీలో కష్టపడి పనిచేసేవారికే ప్రాధాన్యత. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే. పార్టీ మన అందరిదీ అనే విషయాన్ని గుర్తించండి. పార్టీకోసం కష్టపడేవారికి, ఆ ప్రక్రియలో నష్టపోయినవారికి పూర్తిగా అండగా ఉంటాం. వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తాం. దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. మన పార్టీకి లక్షలమంది కార్యకర్తలు, కోట్లమంది అభిమానులు ఉన్నారు. వారంతా పార్టీ మీద అధారపడి ఉన్నారు. వీరందర్నీ మన పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురావాలి. గ్రామాల వరకూ అనుబంధవిభాగాల నిర్మాణం కావాలి. పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కింది స్థాయి వరకూ కదలిక రావాలి. ప్రజల తరఫున పోరాటాల్లో చురుగ్గా ఉండాలి" అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.జాతిపితా మహాత్మాగాంధీ , భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ గాంధీ, శాస్త్రి విగ్రహాలకు పూలమాలలవేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ అనుబంధ విభాగాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన



మాట్లాడారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో పాలన కుప్పకూలిందని ఆరోపించారు. వందరోజుల్లోనే బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ, వాలంటీర్ల వ్యవస్థ , రైతు భరోసా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం తిరోగమనంలో పయనిస్తోందని, రాష్ట్రంలో రెడ్ బుక్ పాలనతో దాడులకు , విధ్వంసాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని విమర్శించారు. విజయవాడలో వరదల వల్ల నష్టపోయిన బాధితులకు పరిహారం అందడం లేదని అన్నారు. అనుకూలురైన వ్యక్తులకే పరిహారం అందిస్తున్నారని జగన్ మండిపడ్డారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే చర్యలు తీసుకోలేదని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికే ప్రాధాన్యం ఇస్తామని అన్నారు.

# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ



'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. "సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు.ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు.ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం.నేడు (బుధవారం) దేశవ్యాప్తంగా గాంధీ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ ప్రచారంలో పాల్గొన్నారు. ఢిల్లీలో స్కూల్ పిల్లలతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ చీపురు పట్టి, పరిసరాలను పరిశుభ్రపరిచారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. 'స్వచ్ఛతా హి సేవా 2024' కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న భారత దేశాన్ని అందరం కలిసి సాకారం చేద్దామన్నారు. అందుకు ఈరోజు మనకు ఈ స్ఫూర్తిని అందిస్తుందన్నారు. నేటితో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రయాణం 10 సంవత్సరాల మైలురాయిని చేరుకుందని ప్రధాని పేర్కొన్నారు.గత పక్షం రోజుల్లో దేశవ్యాప్తంగా కోట్లాది మంది 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. నిరంతర కృషితోనే మన భారతదేశాన్ని పరిశుభ్రంగా మార్చుకోగలం. ఈ రోజున పరిశుభ్రతకు సంబంధించిన సుమారు 10 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. మిషన్ అమృత్ కింద దేశంలోని పలు నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లు నిర్మించనున్నామన్నారు. ఇది స్వచ్ఛ భారత్ మిషన్‌ను మరో మైలురాయి దాటిస్తుందన్నారు.

# చెత్త పన్ను రద్దు

అమరావతి: రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు గుడ్‌న్యూస్ చెప్పారు. నేటి నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు.జయంతి సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు."మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకెళ్లారు. బానిసత్వం వద్దు.. స్వాతంత్ర్యమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్‌కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛభారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేశారు. దీనికి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. 2లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చాం.రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరం లోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా ముందుకెళ్లాలి. 2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదు. ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛ సేవకులే. కొందరు స్వార్థ పరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుంది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద వైద్యకళాశాల ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు అన్నారు.ఏపీ సీఎం చంద్రబాబు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పర్యటించారు. గాంధీ జయంతి సందర్భంగా ఇక్కడ నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.విద్యార్థులు, పారిశుధ్య కార్మికులతో కలిసి స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. నేషనల్ కాలేజీ ప్రాంగణంలో గాంధీ విగ్రహానికి చంద్రబాబు నివాళి అర్పించారు. స్వాతంత్ర్యం కోసం బాపూజీ చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు.అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు.. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని చెప్పారు.

### లాల్ బహదూర్ శాస్త్రి నిజాయతీ, నిరాడంబరత అందరికీ స్ఫూర్తిదాయకం

'జై జవాన్, జై కిసాన్' పిలుపునిచ్చి దేశాన్ని ముందుకు నడిపించిన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని చంద్రబాబు తెలిపారు. ఆయన నిజాయతీ, నిరాడంబరత, వ్యక్తిత్వం, త్యాగశీలత అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని చెప్పారు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశం గర్వించదగ్గ ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సీఎం చంద్రబాబు మూడు గుడ్ న్యూస్లు చెప్పారు. ఇవాళ్టి నుంచి చెత్త పన్ను వసూలు పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు.అంతే కాకుండా డ్వాక్రా సంఘాలను ఇకపై చిన్నతరహా పరిశ్రమలుగా గుర్తిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్గా మార్చేందుకు కృషి చేస్తున్న వారి కోసం ప్రత్యేకంగా గ్రూప్స్ ఏర్పాటు చేయబోతున్నట్టు వెల్లడించారు.మచిలీపట్నంలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం అక్కడకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీజీ ఆశయాలు మేరకు వచ్చిదే స్వచ్ఛ భారత్ నినాదమన్నారు చంద్రబాబు. అందుకే దీన్ని 2014 అక్టోబర్ 2న ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారని గుర్తు చేశారు. దీని అమలు కోసం ప్రత్యేకంగా ఉపసంఘం ఏర్పాటు చేశారని దానికి తాను అధ్యక్షత వహించాని తెలిపారు. అంతే కాకుండా చెత్త నుంచి సంపద సృష్టించే విషయంలో కూడా వినూత్న ఆలోచనలు చేస్తున్నట్టు వెల్లడించారు చంద్రబాబు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం.. మొస్సాద్ సమీపంలో భారీ గుంత..!

బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ శత్రు దేశంపై ప్రయోగించింది. వీటిలో ఒకటి ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్‌లోని మొస్సాద్ ప్రధాన కార్యాలయం సమీపంలో పడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీ గుంత ఏర్పడింది.క్షిపణి పడిన సమయంలో పెద్దఎత్తున దుమ్ము రేగడంతో అంతకుముందు అక్కడ పార్క్ చేసిన వాహనాలన్నీ మట్టిలో కూరుకుపోయినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ గుంతకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. హెజ్‌బొల్లాలోని కీలక ప్రాంతాల్లో ఐడీఎఫ్ దళాలు భీకర దాడులు చేసిన తర్వాత.. ఆ దేశంపై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగింది.ఇరాన్ దాడితో అలర్టు అయిన ఇజ్రాయెల్.. దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా సైరన్ల మోత మోగింది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల ప్రయోగం అనంతరం ఇరాన్ స్పందించింది. అక్కడి పౌరులనుద్దేశించి ఈ దాడులు చేయలేదని.. చనిపోయిన హమాస్ అధినేత ఇస్మాయెల్ హనీయా, హెజ్‌బొల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లా, నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా ఈ దాడులు చేపట్టినట్లు అధికారికంగా ప్రకటించింది.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతుళ్లకు గాయాలు





మహబూబాబాద్ టౌన్(గౌతమ్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుళ్లకు గాయాలైన ఘటన కొత్తగూడ మండలంలో చోటుచేసుకుంది. ఎంహెచ్‌బిడి జిల్లా కొత్తగూడ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మధు.. తన ఇద్దరు కూతుళ్లను నర్సంపేటలో హాస్టల్లో చదివిస్తున్నారు. దసరా సెలవులు రావడంతో మంగళవారం బైకుపై కూతుళ్లతో కలిసి పెగడపల్లికి వస్తున్నాడు. కొత్తగూడ సమీపంలో బైకును కారు ఢీకొట్టడంతో మధు కాలు విరగగా.. ఇద్దరమ్మాయిలకు గాయాలయ్యా యి. ఆస్పత్రికి తరలించారు. 01/10/2024

# ఘనంగా గాంధీ జయంతి



చేగుంట(గౌతమ్ న్యూస్): చేగుంట మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పుష్పమాలవేసి నివాళు లర్పించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, శాంతి, అనే ఆయుధాలను ధరించి భారతదేశ నుండి తెల్లదొరలను తరిమి, భారతీయులకు బానిస సంకెళ్ల నుండి విముక్తి కలిగించిన మహానుభావుడని, అతని అడుగుజాడల్లో మనమందరం నడవవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, గాంధీజీ మనందరికి స్ఫూర్తిదాత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, చల్లా లక్ష్మణ్, వరాల నరసింహులు, గందె పాండు, జగన్ లాల్, గర్దాస్ మనోహర్ రావు, రావుల వెంకటేష్, కొంతాలపల్లి పెంటా గౌడ్, కర్రె సిద్ధిరాములు, దేవానంద్, తీగుళ్ల స్వామి, మధుసూదన్ రెడ్డి, సంయోద్దీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి




చేగుంట(గౌతమ్ న్యూస్): చేగుంట మండల కేంద్రంలోని మండల కేంద్రంలో లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 2, - 1904 వారణాసి లోని రామ్ నగర్ లో హిందూ కుటుంబంలో జన్మించాడని,భారత దేశ రెండవ ప్రధానమంత్రి , భారతదేశ స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్రధారి అని,భారతదేశ ప్రభుత్వంలోచేరి జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వంలో మొదట రైల్వే మంత్రిగా, తరువాత భారతదేశ రెండవ ప్రధానమంత్రిగా పదవి చేపట్టాడు అని, అతను 1965 ఇండో-పాకిస్థాన్ యుద్ధం కాలంలో దేశాన్ని ముందుండి నడిపించాడు అని,అతని నినాదం "జై జవాన్ జై కిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోనికి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండిపోయింది అని, తస్కెంట్ ఒప్పందంలో కీలక పాత్ర వహించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మణ్, వరాల నరసింహులు, గందె పాండు, జగన్ లాల్, గర్దాస్ మనోహర్ రావు, రావుల వెంకటేష్, కొంతాలపల్లి పెంట గౌడ్, కర్రె సిద్ధిరాములు, తీగుళ్ల స్వామి, కిషన్,మధుసూదన్ రెడ్డి, సమియోద్దీన్,దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో ఘనంగా గాంధీ జయంతి



## తెలుగుదేశం పార్టీ కార్యాలయం



పోలవరం నియోజకవర్గం (గౌతమ్ న్యూస్): మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా పోలవరం పంచాయతీ ఆఫీస్ లో మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గారు పంచాయతీ ఆఫీస్ లో 100రోజులు పాలన పూర్తిఅయినా సందర్భంగా గ్రామ సభలో పాల్గొని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన అధికారులు దృష్టికి గాని మాదృష్టికి గాని తీసుకొస్తే వెంటనే కుటమి ప్రభుత్వం న్యాయం జరిగేలాగా చూస్తుందని పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గారు తెలిపారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# రైతులందరూ కలెక్టరేట్ ముట్టడికి తరలి రావాలి



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): ఈనెల 4వ తేదీన జగిత్యాల కేంద్రంలోని చలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరుతూకోరుట్ల నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు పిలుపునిచ్చారు బుధవారం మెట్పల్లి శివారులోని విదీత్ రెడ్డి గార్డెన్లో నిర్వహించిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రెండు లక్షలు రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా చేయాలని రైతు భరోసా ఎకరానికి 15000 చొప్పున వెంటనే జమ చేయాలని అన్ని రకాల వరికి క్వింటాల్ కు 500 బోనస్ ప్రకటించాలని కోరుతూ జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు కుల బంధువులు అందరూ హాజరుకావాలని మెట్పల్లి పట్టణ మున్నూరు కాపు అధ్యక్షులు ఓజ్జల శ్రీనివాస్ మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షులు లైసెట్టి శంకర్ కోల రాజేందర్ మార్గం నరేష్ గోల్కొండ పవన్ కోట రమేష్ బందెల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలో ఎంపీడీవో , తహసీల్దార్ కార్యాలయం పలు పంచాయతీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు నాయకులు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పలువురు ప్రతిజ్ఞలు, ఈ జయంతి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీడీవో కార్యాలయంలో బాపూజీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీంద్ర రావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్, ఈది గణేష్, మోకాళ్ళ పోషల్, ఇస్లావత్ రెడ్యానాయక్, గడ్డం మధుసూదన్ రెడ్డి, సంజీవ నాయక్, బుర్రధర్మయ్య గౌడ్, వల్లాల కృష్ణ, సదానందం, సేవియానాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ పోరాట ఫలితమే సంక్షేమ చట్టం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా. విద్యానగర్ కాలనీలో మార్బుల్స్ యూనియన్ కార్యాలయం ప్రారంభం.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు సంఘటితమైతేనే సాధించుకున్న హక్కులు పరిరక్షించబడతాయని, కొత్త హక్కులు సాదించుకోగలుగుతామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో ఏఐటీయూసీ అనుబంధ భద్రాద్రి జిల్లా మార్బుల్స్ అండ్ టైల్స్ గ్రానైట్స్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని బుధవారం అయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్మికుల సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు ఎన్నోపోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, అందులో భంగంగానే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్పుచేసి కార్మికులపై కర్ర పెత్తనం చేసేందుకు యాజమాన్యాలకు వెసులుబాటు కల్పిస్తోందని, దీన్నీ తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమ కోసం బోర్డు ఏర్పాటు ఏఐటీయూసీ, కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని, ఈ సంక్షేమ బోర్డును, తద్వారా కార్మికులకు కలిగే ప్రయోజనాలు పకడ్బందీగా అమలు చేసేందుకు కేంద్రంపై పోరాడాలన్నారు. ఐటీయూసీతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, అనాదిగా కార్మికుల పక్షాన పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీనేనని అన్నారు. సమిష్టి నిర్ణయాలతో సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, పోగుల కోటేశ్వర్ రావు, సంఘం నాయకులు టి మల్లేష్, ఏం చిన్న, ఆర్ రాజు, ఎస్ కె చాంద్, ఏ సారయ్య, ఎల్ బలరాం, రవిచందర్, కిరణ్, హత్తిరామ్, రాజు, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి జీవితం ప్రపంచానికే ఆదర్శం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజి జయంతి వేడుకలు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : అహింసా మార్గాన్ని ఎంచుకొని ఎంతటి విజయాలనైనా సాధించవచ్చని నిరూపించిన జాతిపిత మహాత్మగాంధీ ప్రపంచానికే ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర సమితీల పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో శేషగిరిభవన్లో బుధవారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, రామాటాకీస్ రోడ్డులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం తమ ప్రాణాలను ఘనంగా పెట్టి పోరాడిన నాటి మహానీయులను మరువవద్దని, వారి ఆశయాలను సాధించేందుకు భారత పౌరులుగా పునరంకితం కావాలన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను కోల్పోయారని బ్రిటీష్ దొరల కంబంద హస్తాల నుంచి దేశానికి విముక్తి కలిగించారన్నారు. అలాంటి వ్యక్తులు మహాత్మాగాంధీ ప్రముఖంగా నిలుస్తాదని, అహింసా మార్గాన్ని ఎంచుకొని దేశ ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చి స్వాతంత్రోద్యమంలో భాగస్వామ్యం చేశాడన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగడం లేదని, ఏండ్లు గడుస్తున్నా స్వాతంత్ర్య పోరాట ఫలాలు పేదల దరిచేయడం లేదన్నారు. పాలకుల నేరపూరిత నిర్లక్ష్యంవల్ల అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు ప్రజలు చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని, అందుకోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేసే భాధ్యతను స్వీరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గొనె మని, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయకుమార్, పి సత్యనారాయణాచారి, మతాంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, గుత్తుల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ధనలక్ష్మి, సర్వేశ్వర రావు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సర్వమత ప్రార్ధనలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి జిఎం పర్సనల్ ,వెల్ఫేర్, ఆర్ సి, పి.సామ్యూల్ సుధాకర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా సింగరేణి డిస్ట్రిక్ అసోషియేషన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు భారత దేశ సర్వమానవాళి శాంతిని కాంక్షిస్తూ ఉదయం 8.30 గంటలకు సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి - సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పి.సామ్యూల్ సుధాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి - సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పి.సామ్యూల్ సుధాకర్ గారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి సంధర్భముగా సింగరేణి డిస్ట్రిక్ అసోషియేషన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యం లో సర్వమత ప్రార్ధనలు జరుపుకోవటం చాలా సంతోషం అని మహాత్మా గాంధీ కలల ను సాకారం చేసే విధముగా ఇకమత్యం తో జాతి, కుల భేదాలు లేకుండా కలసి మెలసి ఉండాలని, అహింసా మరియు సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆ మహానుభావుని కలలను సాకారం చేయాలని కోరారు. అనంతరం సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నుండి సూపర్ బజార్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వరకు రెంజర్ టీం లీడర్లు గైడ్ కెప్టెన్లు రోవర్స్,స్కౌట్స్ మరియు వివిధ పాఠశాలల విద్యార్ధి విద్యార్థుల తో కలసి ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పులమాలలతో మరియు పూలతో ఘనముగా నివాళులు అర్పించారు. అదే విధముగా స్వచ్చతా 4.0 సంధర్భముగా సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు పరిసరాల ను శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ - ఆర్సి - సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పి.సామ్యూల్ సుధాకర్ తో పాటు బిఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, రామ స్వామి, భాగం శ్రీనివాస రావు, ఎం.అశోక్, బి.ప్రకాశ రావు, రాజ్యలక్ష్మి, దిలీప్, అక్బర్, షరీఫ్, స్కౌట్ మాస్టర్లు, రోవర్ స్కౌట్ లీడర్లు,రెంజర్ టీం లీడర్లు, గైడ్ కెప్టెన్లు రోవర్స్,స్కౌట్స్ మరియు వివిధ పాఠశాలల విద్యార్ధి విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి





(గౌతమ్ న్యూస్): నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి జయంతి సందర్భంగా శ్రీ కన్యాక పరమేశ్వరీ దేవాలయం దగ్గర ఉన్నటువంటి విగ్రహానికి, అదేవిధంగా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించిన స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు.

# నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో వీరభద్ర స్వామి వారి దేవాలయంలో అన్నదాన కార్యక్రమానికి

హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు




(గౌతమ్ న్యూస్): నేడు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో వీరభద్ర స్వామి వారి దేవాలయంలో గుడెబల్లూర్ లక్ష్మీనారాయణ గారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి గారు, బాలకృష్ణ రెడ్డి గారు, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి గారు మరియు ముఖ్య నాయకులు.



ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మక్తల్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఆలయాన్ని కూడా అభివృద్ధి చెయ్యడంలో నా వంతు కృషి తప్పకుండా ఉంటుందని తెలియజేశారు. అందులో భాగంగానే వీరభద్ర స్వామి వారి ఆలయంలో షెడ్డు నిర్మాణానికి తనవంతుగా 5లక్షల రూపాయల సాయం అందిస్తానని తెలిపారు. అందులో భాగంగానే బాలకృష్ణ రెడ్డి గారు ఆలయానికి రంగులు వెయ్యడానికి తనవంతుగా 1,01,000/- రూపాయలను అందించారు.

# మానుకోట జిల్లాలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అతి సామాన్య



కుటుంబంలో జన్మించి ప్రపంచంలో అత్యున్నతమైన యూనివర్సిటీ నుండి లా డిగ్రీ పూర్తి చేశారని, భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో తెల్లవారి పై శాంతి, అహింస మార్గాల ద్వారా దేశ ప్రజలను చైతన్యపరిచి స్వాతంత్రం సాధించడంలో కీలక భూమిక పోషించారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గాంధీజీ గురించి ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందని, స్వతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన ఉద్యమాలు వెలకట్టలేనివాన్నారు. మహాత్ముల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా వారు చేసిన సేవలను ఎప్పటికీ స్మరించుకోవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి అత్యున్నతమైన పేరు ఉందని అందులో గాంధీజీ చూపిన మార్గాలు ఎందరికో ఆదర్శప్రాయం అని,

ఆయన జీవన ప్రమాణాలు, మార్పు, నీతి,నిజాయితీ, శాంతి, అహింస, ఆయన జీవితమే ఒక మెసేజ్ గా సిద్ధాంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. అంతకు ముందు మహబూబాబాద్ పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మగాంధీ జయంతివేడుకలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్.

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి ప్రధాన కారణం మహాత్మాగాంధీ అని అన్నారు. ఓ సామాన్యుడిలా జీవితాన్ని ప్రారంభించిన గాంధీ మహాత్ముడిగా మారిన తీరు అమోఘం. అహింస అనే ఆయుధంతో బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టిన తీరు అద్భుతం అని అన్నారు.ఒక్క భారతావనిని మాత్రమే కాకుండా ప్రపంచం మొత్తానికి స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన బాపూజీ అని ఎస్పీ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి



సందర్భంగా ఆయన సాధించిన పది అద్భుత విజయాలను దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం, సత్యాగ్రహం, చంపారన్ ఉద్యమం, ఖేడా సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమం, దండి యాత్ర, క్విట్ ఇండియా ఉద్యమం, స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి, అంటరానితనంపై పోరాటం, ఖిలాఫత్ ఉద్యమం గురించి సిబ్బందికి అధికారులకు ఓకసారి గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలొ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఆర్.ఐలు అనిల్, భాస్కర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లాప్రభుత్వ హాస్పిటల్ లో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లాహాస్పిటల్ సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ బానోత్ జగదీశ్వర్, హాస్పిటల్ సిబ్బంది.

మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్,చీరల పంపిణి చేసిన సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, ఐయంఏ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూనాయక్, డాక్టర్ సురేందర్, డాక్టర్ వైదేహి, డాక్టర్ వెంట్రాములు, డాక్టర్ రూప్ లాల్, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ వీరన్న, డాక్టర్ శ్రీనివాస్ లు ఉన్నారు.

గాంధీ జయంతి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్రావు, ఎమ్మెల్యే మురళి నాయక్. గత తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుని ఉజ్వల భవిష్యత్తుకోసం పాటుపడేందుకు మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకుందాం. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు



అర్పించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా నాయక్ పాల్గోన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు వారి యొక్క అడుగుజాడల్లో వారి యొక్క నడిచి శాంతియుత మార్గాన్ని ఎంచుకోవాలన్నారు అలాగే అక్టోబర్ 2, గాంధీ జన్మించిన భారతదేశంలో గాంధీ జయంతి ఎంతో గొప్పగా జరుగుతుంది. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్రధారి అయిన గాంధీని దేశమంతా తలచుకుంటుంది స్వాతంత్రోద్యమంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆయన భారతదేశం నుండి బ్రిటన్ పాలనను ముగించారు.



భారతదేశ చరిత్రలోనే ఇది అరుదైన ఘట్టం ప్రపంచవ్యాప్తంగా గాంధీ చెప్పిన అహింసా, శాంతి, న్యాయం, సమానత్వం అనే ఉద్యమాలను ప్రేరేపించింది గాంధీ జయంతి సందర్భంగా మనం గాంధీని తలుచుకుంటూ మన స్నేహితులకు, బంధువులకుస్వాతంత్ర్యం పేరు చెబితే చాలు గుర్తొచ్చేది మహాత్మా గాంధీని అతను తన ప్రాణాన్ని స్వాతంత్రం కోసమే అర్పించారు అందుకే గాంధీ జయంతిని స్ఫూర్తివంతంగా నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు అలవాటులకు కౌన్సిలర్ లోపల వార్డుల నాయకులు జిల్లా నాయకులు యూత్ నాయకులు ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నందు అహింస, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మర్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి, బండారు దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వోలం రమేష్, సిహెచ్ వసంతరావు, ఎండి అయబ్ ఖాన్, యాదగిరి,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ, మాజి ఎంపీటీసీ బలు, మల్సూర్, దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, బలు, తరాల సుధాకర్, పూలపాక నాగరాజు, చెడుపల్లి ఎలేందర్, ఎండి తాజుద్దీన్, రషీద్ ఖాన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకూల రాంబాబు, సరయ్య, సేవల్, బన్నిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్, ఎండీ సమీర్, అరుణ్,బాధ్య, ఉప్పునుంతల శ్రీను, మామిడిచెట్టు మల్లయ్య, బాల, మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్, పిల్లి రమేష్,బానోత్ వెంకన్న, ఆగి చిన్న వెంకన్న, కిరణ్, ఎండి నూరోద్దీన్, బాల్మోహన్, నరసింహారెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

కురవి పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, కురవి మండల ఉపాధ్యక్షులు బాలగానీ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవేరి మోహన్ రావు పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్ డోర్నకల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ సుధాకర్ నాయక్, మాజీ గుడి చైర్మన్ రాము నాయక్ ,మాజీ సర్పంచ్ తుకారం నాయక్, గాదే వీరభద్రం, లక్ష్మయ్య ,బెడద వీరభద్రం, ఆనందం ,కామెళ్ళ వీరన్న, వినయ్, శరత్ ,శ్రీధర్, సుమన్, చిన్నం గణేష్ ,తదితర ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలేజ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ స్టేడియం నందు బ్లడ్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి వారిని స్మరించుకున్న ఎమ్మెల్యే. ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ జీవితంలో ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించకపోతే, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఉన్నట్టుండి ఈ మధ్యకాలంలో చిన్న పెద్ద అనే భేదం లేకుండా గుండెపోటుతో చనిపోతున్నారు, ఇటువంటి తరుణంలో ఆరోగ్యంగా కాపాడుకునే బాధ్యత, డాక్టర్ గా ప్రాణం విలువ తెలిసిన వాడిగా చెప్తున్నాను మీ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే మీరు మీ యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అదే విధంగా ప్రతి మనిషి ఆరు నెలలకు ఒక్క సరి రక్తాన్ని ఇవ్వడం వల్ల ఒక మనిషిని బ్రతికించిన వారవుతారు అలాగే వారు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని బ్లడ్ క్యాంప్ నిర్విస్తున్నటువంటి కాలోజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ బృహత్తరమైన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పలు వార్డుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్,పట్టణ కేంద్రంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155 జయంతి ఉత్సవాలు మహబూబాబాద్





పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని స్థానిక శ్రీనివాస్ థియేటర్ ఎదురుగా

మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండ వేసి, నివాళులర్పించడం జరిగింది





నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ 1865 గుజరాత్ రాష్ట్రంలో పోరుబంధర్ లో జన్మించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అహింస, మార్గంగా ఎన్నో ఉద్యమాలు చేసి రెండు వందల సంవత్సరాలు మన భారతదేశాన్ని ఏలిన బ్రిటి సామ్రాజ్యాన్ని అహింస మార్గంలో తన్నిదరిమికొట్టినా గొప్ప నాయకులు, భారతదేశానికి వన్నె తేచ్చిన గొప్ప స్వతంత్ర సమర యోధుడు అందుకనే ప్రజలందరూ గాంధీ ని ఇవాళ జాతిపితగా బాపుగా స్మరించుకుంటూ భారతదేశం జాతిపితిగా లికించుకున్న నాయకుడు అటువంటి గాంధీ ని యువత స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత రాజకీయంలో అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవాలని మాట్లాడం జరిగింది. ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో

## డిసిసి అధికార ప్రతినిధి

అరెంధ్ర వెంకటేశ్వర్లు, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కో –ఆర్డినేటర్ పింద్రాల రాందాసు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏ బ్లాక్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, వినోద, టౌన్ ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి, ఐఎన్టీయూసి టౌన్ అధ్యక్షుడు మందాటి శ్రీనివాస్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బట్టు దేవ్ సింగ్, నాయకులు హరుణ్, జాకీర్, హలీం, సంతోష్, లక్ష్మాయ్యా, వీరేందర్,



వీరభద్రమ్, గాంధి వీరన్న 15 వార్డ్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

సత్యం, శాంతి, అహింసలే, ఆయుధాలగా చరిత్రపై చెరగని సంతకం చేసిన మహాత్ముడు గాంధీ - భూపాల్ నాయక్. అహింసతోనూ ప్రపంచాన్ని జయించవచ్చని నిరూపించిన వీరుడు మహాత్మా గాంధీ. ఖండాంతరాలు దాటి ప్రపంచ దేశాలు గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తున్నాయి. గాంధీ కలలుగన్న సుభిక్షమైన భారత దేశ సాధనలో ప్రతీ ఒక్కరు పాలుపంచుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది. జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి జయంతి



సందర్భంగా మరిపెడ బంగ్లా గెస్ట్ హౌస్ వద్ద ఉన్న మహాత్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి దేశ ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపిన కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు, స్వాతంత్రం సాధించాలంటే హింస ఒక్కటే మార్గం కాదని, అహింసతోనూ ప్రపంచాన్ని జయించవచ్చని నిరూపించిన వీరుడు మహాత్మా గాంధీ. అందుకే ఆ మహాత్ముడి ఖ్యాతి కేవలం భారత దేశానికి మాత్రమే పరిమితం కాలేదు. ఖండాంతరాలు దాటి ప్రపంచ దేశాలు గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తున్నాయి. ప్రపంచదేశాలు గౌరవించి, స్మరించుకుంటున్న మహాత్మా గాంధీ మన జాతి పిత కావడం నిజంగా మన అదృష్టం. గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుంది, అహింసా శాంతి సత్యమే ధ్యేయంగా గాంధీజీ పనిచేశారని అన్నారు..గాంధీజీ ఆశయాల సాధనకు నేటి సమాజం కృషి కోరారు. గాంధీ కలలుగన్న సుభిక్షమైన భారత దేశ సాధనలో కుల, మతాలకు అతీతంగా ముందుకు సాగుతూ, ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల వలె కలిసి మెలిసి జీవించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పలువరు నాయకులు ఆయన అభిమానులు పెద్దయత్తున పాల్గొన్నారు.

అక్టోబర్ 2 న నా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్క్ వద్దగల గాంధీ విగ్రహానికి పులగమాలలు వేసి నివాళులర్పిస్తున్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులోని ఇందిరా గ్రౌండ్ దగ్గర త్రివర్ణ పార్క్ఎదుట మొక్కల నాటిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి, చిత్రంలో మున్సిపల్ సిబ్బంది క్రాంతి గ్రీన్ టీం మరియు వార్డు ప్రజలు కొమ్ము పురుషోత్తం సత్యనారాయణ పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న నారాయణ గౌస్ వెంకటరమణ మరియు ఆశా వర్కర్ మాధవి,తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ మరియు దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి పుట్టినరోజు సందర్భంగా, ఐ డి ఓ సి మహబూబాబాద్ లో గాంధీ పటానికి పూలార్పణ చేసిన పిదప, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మా గాంధీ ఫోటోకు పులార్నవేసి, కొబ్బరికాయ కొట్టటం జరిగినది. గాంధీ ఆశయాలను, మౌనంతో ఎన్నో పరిష్కారాలు అవుతాయయనీ మరియు అహింసాతో ఎన్నో విజయాలు సాధించామని, వారి మార్గంలో నడవాలని, అలాగే జై కిసాన్, జై జవాన్ అనే నినాదంతో మన దేశ రెండవ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి నినాదాలు ఈరోజు వరకు మనమందరం పాటిస్తున్నాము. ఎన్ సి వి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ ఓబిలిశెట్టి రామకృష్ణ, సపోర్టింగ్ స్టాఫ్ అనిత మరియు ప్రజలు పాల్గొన్నారు. అలాగే గున్నూరు సబ్ సెంటర్ లోని ఎల్బీజీ నగర్ లో మెడికల్ క్యాంపు నిర్వహించి, 76 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు







ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎం సి హెచ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సారంగపాణి, వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, సిస్టర్ విజయ కుమారి, ఆశాలు ఉమాదేవి, రమ మరియు ప్రజలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

పూలమాలలు వేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం.



మహబూబాబాద్ ప్రతినిధి,(గౌతమ్ న్యూస్): కురవి అక్టోబర్ 2: మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కురవిమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరభద్రం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మహాత్మా గాంధీ గొప్ప నాయకుడని న్యాయశాస్త్ర గ్రాడ్యుయేట్ గొప్ప చదువులు చదివి జైనమతాన్ని అనుసరించేవారని అన్నారు. గాంధీ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి దేశప్రజలను చైతన్యవంతులను చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. గుజరాత్ రాజధాని నగరమైన అహ్మదాబాద్‌లో 1951లో అన్ని కులాలు, మతాల వారికి ఉమ్మడిగా ఉండే ఆశ్రమాన్ని స్థాపించాడని, ఈ ఆశ్రమంలో ఆయన మంచి జీవితాన్ని గడిపారని తెలిపారు. 1932లో, అంటరానివారిని వేరు చేయాలనే బ్రిటిష్ వారి నిర్ణయాన్ని కాపాడేందుకు గాంధీజీ 6 రోజుల నిరాహార దీక్ష చేపట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆవేరే మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్, డోర్నకల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ సుధాకర్ నాయక్, చిన్నం గణేష్ ,మాజీ గుడి చైర్మన్ రాము నాయక్ ,మాజీ సర్పంచ్ తుకారం నాయక్, బాదే వీరభద్రం, మీర్యాల లక్ష్మయ్య ,బెడద వీరభద్రం, ఆనందం ,కామెళ్ళ వీరన్న, వినయ్ ,శరత్ ,శ్రీధర్, సుమన్ ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం స్థానిక బాలాజీ గార్డెన్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 52 సంవత్సరాలుగా పిఆర్టియు అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించిందని ఆయన అన్నారు. గత పిఆర్సి లలో మంచి ఫిట్మెంట్ ఇప్పించడానికి పిఆర్టియు కృషి చేసిందని, ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీ పదోన్నతులను 20వేల మందికి ప్రమోషన్లు 30 వేల మందికి బదిలీలు జరగడానికి పిఆర్టియు కృషి చేసిందని ఆయన అన్నారు. ఇటీవల ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా కరెంటు సరఫరా చేయడానికి జీవో తీసుకువచ్చిందని, పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉన్నటువంటి పరిస్థితుల్లో పారిశుద్ధ్య కార్మికుల నియామకానికి పిఆర్టియు కృషి చేసిందని ఆయన అన్నారు. రేషనలైజేషన్ సంబంధించి అసంబద్ధంగాఉన్న జీవో నెంబర్ 25ను తప్పనిసరిగా సవరించి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా సవరణలతో త్వరలో తీసుకొస్తుందని ఆయన అన్నారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు, మంచి ఫిట్మెంట్తో పిఆర్సి త్వరలో ఇప్పిస్తామని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని ఒప్పించిసిపిఎస్ రద్దు చేపిస్తామని, ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనలు తీసుకువచ్చి ఎంఈఓ డైట్ లెక్చరర్ డిప్యూటీ డి ఓ వంటి ప్రమోషన్లు వచ్చేలా కృషి చేస్తామని, కేజీబీవీ ,గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు, అనేక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యలు అయినటువంటి హెల్త్ కార్డులు జీరో వన్ జీరో వేతనాలు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా భద్రీనారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మందల తిరుపతిరెడ్డి, ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈదునూరు రవీందర్ రెడ్డి, అబ్దుల్ గఫార్, ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేం.యాకుబ్ రెడ్డి, శ్రీరంగం, జనగామ జిల్లా శాఖ బాధ్యులు కొల్ల మహిపాల్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు కుడితి ఉపేందర్ రెడ్డి, టి మురళీధర స్వామి, బి గీత, వై.ఉమాదేవి, శ్రీధర్, హల్యా నాయక్, పెరుమాండ్ల రామ్మూర్తి, వై గాయత్రి, ఆర్ యాకయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, కే.వెంకటరెడ్డి, రాంజీ, సుజాత, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన రమ్య!!

### పేద కుటుంబంలో వైద్యం!! - బిజ్జారం గ్రామం రికార్డు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (గౌతమ్ న్యూస్): ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లా జోగులంబ గద్వాల జిల్లా పరిధిలోని మల్లకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన ఎస్ రమ్య ఎంబీబీఎస్ సీటు సాధించి రికార్డ్ సృష్టించారు, అతి పేద కుటుంబానికి చెందిన రమ్య తల్లిదండ్రులు వృత్తి ధర్మంగా కల్లు వ్యాపారం చేసుకుని ఇవ్వడం కొనసాగిస్తుంటారు, అలాంటి పేద కుటుంబంలో వైద్యం వికసించింది, ఎస్ ,శంకర్ గౌడ్ కుమార్తె రమ్య ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అంతేకాక గ్రామంలో దాదాపు నలుగురు ఎంబీబీఎస్ సీటు సాధించగా ఇటీవల 19 మంది ఎంపీపీ సీటు సాధించి బిజ్వారం గ్రామానికి రాష్ట్ర చరిత్రలో ఒక ప్రత్యేక గుర్తింపుగా తీసుకురావడం పట్ల ఆ గ్రామ ప్రజలు ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులను అభినందించి ప్రశంసలు కురిపించారు, ఇలాంటి పేద కుటుంబంలో వైద్య వృత్తిలో ముందుకు సాగుతూ నిత్యం పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని తమ సేవలను పేద ప్రజలకు ఉచితంగా అంకితం చేస్తామని డాక్టర్ వృత్తిగా తమ కర్తవ్యాన్ని తమ లక్ష్యాన్ని నెరవేర్చి పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవలు అందించి ఆదుకుంటామని ఎంబిబిఎస్ సీటు సాధించిన రమ్య హామీ ఇచ్చారు,ఎంబీబీఎస్ సీట్ సాధించిన రమ్యతో తల్లిదండ్రులు



## ఈనెల 6న నర్సంపేటలోజరిగే ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయండి



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): నర్సంపేట సిటిజన్ క్లబ్ లో ఈనెల ఆరవ తారీఖున జరిగే ఉద్యమకారుల సదస్సుకు ఎమ్మెల్సీ కోదండరాం వస్తున్న సందర్భంగా ఉద్యమకారులు ,ప్రజా సంఘాలు ,కుల సంఘాల వాళ్ళు, వర్తక వ్యాపార సంఘాల నాయకులు హాజరుకావాలని జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నల్లబెల్లి మండల ఉద్యమకారులను సంఘటితం చేయుటకు మండల కేంద్రానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతు తెలంగాణ మలిదశ పోరాటంలో నర్సంపేట డివిజన్ మండల కేంద్రాలలో నాన్ పొలిటికల్ జేఏసీగా ఏర్పడి తెలంగాణ ఏర్పడే దాకా అనేకమైన కార్యక్రమాలు చేపడుతు ఒక ఉద్యమ పందాతో ముందుకు వెళ్లడం జరిగిందని, కుల సంఘాలు ప్రజా సంఘాలతో సబండవర్ణాలు ఉద్యమ బాట పట్టే విధంగా 700 రోజుల పై చిలుకు దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఒక మరుపురాని ఘట్టమని సంతోషం వెలిబుచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలం ,ఇల్లు నిర్మాణం, 25 వేల పెన్షన్ సౌకర్యం అందించాలని డిమాండ్ చేశారు. జార?ండ్ ప్రభుత్వం ఉద్యమకారులకు రెండు ఎకరాల భూమి ఉద్యమకారులకు పింఛన్ ఇంటి నిర్మాణాలు చేపట్టిందని వెంటనే అమలు చేయుటకు తెలంగాణ ప్రభుత్వము ఒక కమిటీని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన సమితి జిల్లా అధ్యక్షులు షేక్ జావేద్, ఉద్యమకారులు గుంటి రామచందర్, సాంబరాతి మల్లేశం, సోల్తి సాయికుమార్, వేముల రాజు, పరికి కోర్నెల్, మామిండ్ల పెద్ద ఐలయ్య,యన్నమల్ల నర్సయ్య, ఆకుల సాంబరావు తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ గ్రామీణ వైద్యుడి ఉదారత



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): ప్రభుత్వం బతుకమ్మ చీరెలను నిలిపివేయడం కరెక్ట్ అయిన చర్య కాదు అని మహిళ ప్రతినిధులు అన్నారు ప్రతి మహిళకు 500 రూపాయలు చీరె కోసం అకౌంట్లో జమ చేస్తాననడం విడ్డూరం. అదే 500 పెట్టి రేవంత్ రెడ్డి గారు కొని పెట్టవచ్చు కదా అని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన నాటినుండి తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల ఆత్మహత్యలు నివారించుటకు తెలంగాణకే గొప్ప పండుగ అయిన బతకమ్మకు రాష్ట్రంలోని మహిళలందరికీ చీరెల పంపిణీ జరిగేది. కానీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బతుకమ్మ చీరెల పంపిణీ నిలిపి వేసే సరికి బతుకమ్మ పండుగను సంబరంతో చేసుకునే బీద మహిళలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు మోటపోతుల నరేష్ గారు గ్రామంలోని ఎస్సీ కాలనీ కి చెందిన 30 మంది మహిళలకు 15వేల రూపాయల విలువగల చీరెలను పంచిపెట్టి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా మోటపోతుల నరేష్ గారిని గ్రామంలోని మహిళలందరు అభినందనలు తెలిపారు. చీరెలు కొనుక్కో లేని బీద మహిళలకు ఔత్సాహికులు చీరెలు పంచి ప్రభుత్వానికి ఒక నిరసన సందేశం పంపించాలని పలువురు కోరారు.

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం

**తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు,**

**ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం.**

**ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన



టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ షిగే రిజో కవహర, కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన

ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు.

“తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం.

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు.

అనంతరం భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.

ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం

ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు భట్టి పేర్కొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండల కేంద్రమైన ప్రభుత్వ పాఠశాలలో ఒకటో వ తరగతి నుండి పదోవ తరగతి వరకు చదివి నేడు ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటును సాధించిన ఇస్లావత్ కార్తికేయిని ని గ్రామస్తులు, జడ్పీఎస్ఎస్ టేకులపల్లి పూర్వ విద్యార్థులు మరియు టీఎస్ టిటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు ఇస్లావత్ కార్తికేయిని ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో కార్తికేయిని తల్లిదండ్రులైన టీఎస్ టిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు గిరిజన యుద్ధనౌక ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ - పార్వతి లను ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలో చదివించినందుకు అభినందించి వారిని కూడా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా టీఎస్ టిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వాంకుడు రమేష్ బాబు , సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ అజ్మీర వీరు నాయక్, బోడ గన్నా నాయక్ , సేవాలాల్ సేన నాయకులు ధరావత్ సురేష్ నాయక్ , టేకులపల్లి మండల నాయకులు పుల్ సింగ్ నాయక్, ఇల్లందు మండల నాయకులు ఆంగోత్ రమేష్, పూర్వ విద్యార్థులు బాలు నాయక్ మరియు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసుల సూచనలు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణ ప్రజల కు ఇబ్రహీంపట్నం మండలలలో మరియు మల్లాపూర్ మండల ప్రజలకు.. సి ఐ నిరంజన్.రెడ్డి విజ్ఞప్తి దసరా పండుగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే మీ విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. సెలవులలో బయటకు వెళుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్‌ను ఏర్పాటు చేసుకోవడం మంచింది. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళం అమర్చుకోవడం మంచిది. మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయండి. మీ వాహనాలను మీ ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకొండి. మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి, వీలైతే చక్రాలకు చైన్స్‌తో కూడా లాక్ వేయడం మంచిది. మీ ఇంట్లో అమర్చిన CC Camera లను online లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల బయట కొన్ని లైట్లు వేసివుంటే మంచిది. అల్మరా, కబోర్డ్సకు సంబంధించిన తాళాలు కామన్ ఏరియా అయిన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మరాపైన, డ్రెస్సింగ్ టేబుల్‌లో, కబోర్డ్సలో ఉంచకుండా మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో ఉంచడం మంచిది. మీకు ఎవరిమీదైనా అనుమానం వస్తే 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చెయ్యండి ఇలా చేస్తే నే చోరికి నియత్రి0చ వచ్చు అని.. సి. ఐ..నిరంజన్ రెడ్డి తెలిపినారు..

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): బుధవారం మన జాతిపిత మహాత్మా గాంధీ గారి జన్మదిన వేడుకలు టేకులపల్లి బిఆర్ఎస్ పార్టీ మరియు పిఎసిఎస్ బేతంపూడి సొసైటీ కార్యాలయంలో గాంధీ గారి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ ఉపాధ్యక్షులు చిమల సత్యనారాయణ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ బాలకృష్ణ ఎండి మౌలానా ఉద్యమ నాయకులు తేజావత్ రవి నాయక్ భుక్య లాలు నాయక్ కుమ్మరి కిరణ్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ మూడు బాలు నాయక్ ఎం పుల్ సింగ్ లక్ష్మీనారాయణ శ్రీను లక్పతి రాజు బిక్షం తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటు తో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి



**హన్మకొండ జిల్లా (గౌతమ్ న్యూస్): ఆత్మకూరు మండలం చౌల్లపెల్లి లో పిడుగుపాటు తో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి . పత్తి ఏరడానికి వెళ్లిన కూలీలు వర్షం వస్తుండగా చెట్టు కింద ఉండగా పిడుగు పడడం తో ఇటుకాల నిర్మల,సోలెంక రమ, పిడుగు పడడం తో అక్కడికక్కడే మృతి**

# కొల్లాపూర్ లో బయటపడ్డ దొరల కుట్ర

**గ్రంథాలయ చైర్మన్ ఎంపికలో మరో మోసం!!**

**బలమైన నాయకుని అనగదొక్కిన జూపల్లి!!**

**ప్రజల మనిషి పగిడాలను పక్కన పెట్టిన మంత్రి!!**

**దసరా పండుగ తర్వాత కాంగ్రెస్ కు దంచుడే!?**

**గ్రంథాలయ చైర్మన్ నియామకంలో పచ్చి మోసం!!**

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో అతి ప్రధానంగా చెప్పుకోదగ్గ నియోజకవర్గం కొల్లాపూర్ ఈ విషయాన్ని గత కొన్ని నెలల నుంచి గౌతమ్ న్యూస్ దినపత్రికల్లో కొల్లాపూర్ రాజకీయాల పైన బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల ఉన్నది ఉన్నట్లు ముక్క చూటిగా ప్రత్యేక కథనాలను ప్రచురించి కనువిప్పు కలిగే విధంగా చేసినా కూడా తన పోకూడను మానుకోలేదు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కొల్లాపూర్ నియోజక వర్గం మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రతాపని మరోసారి బీసీల కులాలలోని సీనియర్ నాయకుల పైన ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు బలమైన విమర్శలు వస్తున్నాయి, ఇందుకు ప్రధాన కారణం వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కొల్లాపూర్ నియోజక వర్గంలోని పానగల్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన గోవర్ధన్ సాగర్ అనే వ్యక్తిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, అంతా బాగుంది ప్రస్తుత గ్రంథాలయ చైర్మన్ గా నియమించబడ్డ గోవర్ధన్ నియోజకవర్గం కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గం జిల్లాల్లో పదవి పొందడం పట్ల వనపర్తి నియోజకవర్గం పట్టించి మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన విషయాన్ని ఆ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కార్యకర్తలు నాయకులు అంతర్మాదంలో పడ్డారు, వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ బీసీ సామాజిక వర్గానికి చెందినప్పటికీ గతంలో ఎలాంటి ఎంపిటిసి పదవులు, సర్పంచ్ పదవులు, మండల స్థాయి పదవులు, రాజకీయ



అనుభవం లేదని అలాంటి వ్యక్తికి జిల్లా స్థాయి పదవి ఇవ్వడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, అయినా మంత్రి జూపల్లి కృష్ణారావు గోవర్ధన్ ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించడం పట్ల వనపర్తి



పనిచేసిన నాయకులను పక్కనపెట్టి ఏమీ తెలవని వ్యక్తులకు పదవులు ఇవ్వడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు, కార్పొరేషన్ పదల్లో ఇతర పదవుల్లో బీసీల్లో బలమైన పలుకుబడి కలిగిన నాయకులు ఉన్నప్పటికీ పదవులు ఇవ్వకుండా రాజ్యమేలుతూ మంత్రి తన ప్రతాపని మరోసారి బయట పెట్టుకున్నట్లు బీసీలు ఆరోపిస్తున్నారు, బలహీనులకు తొత్తులుగా పనిచేసే వ్యక్తులకు జిల్లా స్థాయి పదవులు ఇస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మిగిలిపోక తప్పదని ప్రజలు అంటున్నారు, దీనికి ప్రధానంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసనసభ్యులు మెగారెడ్డి జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ జరిగిందో అదే జరుగుతుంది అనే విషయాన్ని ప్రజలు బహిరంగంగా అంటున్నారు, అందుకే ఇలాంటి దుర్మార్గాన్ని తరిమి కొట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమకారుడు జాతీయ అధ్యక్షులు ఆర్ ,కృష్ణయ్య తోపాటు సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ఆలియాస్ నవీన్ కుమార్ ఉద్యమాన్ని బలంగా తెలంగాణలో తీసుకురావడానికి కంకణం కట్టుకున్నారు, ఏ సమయంలో ఏం జరుగుతుందో ఈ తెలంగాణలో తెలవని పరిస్థితి నెలకొన్నది, 2028 కంటే ముందే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కుప్పకూలిపోయే ప్రమాదం నెలకొన్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, కొల్లాపూర్ రాజకీయాలు వనపర్తి రాజకీయాలు రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర కీలక పాత్ర పోషిస్తున్నాయని





కాంగ్రెస్ పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి, వనపర్తి నియోజకవర్గం లో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు పొందిన ప్రస్తుత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఓడించడానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన కృషి అంతా ఇంతా కాదు అయినా ఈ నియోజకవర్గానికి వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కకపోవడం పట్ల వనపర్తి కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన నిరసనలు వ్యతిరేకత ప్రారంభమైంది, వనపర్తి లో బలమైన బీసీ నాయకుడు విద్యార్థి సంఘం నుంచి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన శంకర్ ప్రసాద్ ప్రస్తుతం పీసీసీ డెలిగేటుగా పనిచేస్తున్నారు. కానీ ఆయనకు ఎలాంటి పద్ధతి ఇవ్వకపోయినా ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని చెప్పుకొస్తున్నారు, అది కేవలం ఆత్మగౌరవం ప్రకటన మాత్రమే అంటున్నారు బీసీలు, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి పదవి ఆశించకుండా 42 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్రలో వనపర్తిలో ఆయన వివిధ అంచెల్లో పనిచేసిన కూడా ఆయనను గుర్తించకుండా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల వనపర్తి నియోజకవర్గం లో బీసీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు, ఆయనతోపాటు మరికొంతమంది వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా ఇప్పటికి కూడా పదవులు లేకపోయినా పార్టీ కోసం పనిచేస్తున్నారు, కానీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ మంత్రి జిల్లెల్ల చిన్నారెడ్డి మంత్రం ఏమి పని చేయడం లేదని వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి జిల్లాలో కేవలం పానగల్ , వీపనగండ్ల, చిన్నంబావి మండలం మాత్రమే జిల్లా పరిధిలో ఉన్నాయి, అసెంబ్లీ విషయానికొస్తే పై మూడు మండలాలు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్నాయి, అయినా నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వవలసిన మంత్రి జూపల్లి కృష్ణారావు గత కొన్ని సంవత్సరాల నుంచి వనపర్తి నియోజకవర్గం పైన కన్ను వేసి గాలం వేసి రాజకీయాలు చేస్తున్నాడని వనపర్తి అధికార కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు అంటున్నారు., ఆయనకు సంబంధం లేని నియోజకవర్గంలో జోక్యం చేసుకొని కాంగ్రెస్ పార్టీని భ్రష్టు కొల్లాపూర్ రెండు నియోజకవర్గాల్లోని బీసీ ముదిరాజ్ వర్గం తోపాటు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి, మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గమే కాక సమీప వనపర్తి నియోజకవర్గంలో కూడా తన రాజకీయ అధిపత్యాన్ని కొనసాగిస్తూ ఈ రాష్ట్రంలో ఇతర పార్టీల నుంచి ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో జంపు చేయడం అధికారం చేపట్టడం పదవుల విషయంలో ప్రతి చిన్న విషయాలలో కూడా మంత్రి రాష్ట్రంలోనే చక్రం తిప్పుతున్నాడు అనే విషయం ప్రజల్లో బలంగా వినిపిస్తుంది, ఇటీవల రుణమాఫీ విషయంలో రైతు భరోసా విషయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును ఇతర జిల్లాల్లో పర్యటిస్తున్న సందర్భంగా రైతులు నాడి రోడ్డుపైన నిలబెట్టి ప్రశ్నించిన రోజులు ఇటీవల జరిగిన సంగతి అందరికీ తెలుసు, అయినప్పటికీ కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీ సామాజిక వర్గం ముదిరాజ్ కులానికి చెందిన ప్రజల మనిషిగా పేరుపొందిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డిని గత అసెంబ్లీ ఎన్నికల్లో అవసరాల కోసం వాడుకొని వదిలిపెట్టి వనపర్తి నియోజకవర్గానికి పరిమిత చేశారని విమర్శలు వస్తున్నాయి, వనపర్తి లో కూడా పగడాల శ్రీనివాసరెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తి శాసనసభ్యుడు మెగ్గారెడ్డి ఎంపీ మల్లురవి గెలుపు కోసం ఎంతో కృషి చేశారు, జూపల్లి కృష్ణారావు తో పాటు మెగారెడ్డిని గెలిపించడంలో కొల్లాపూర్ , వనపర్తి రెండు నియోజకవర్గాల్లో పలుకుబడి పొందిన ప్రజా డాక్టర్ ప్రజల మనిషి గా పేరు పొందిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డిని పక్కనపెట్టి పక్కకు నెట్టి వేస్తున్నారని రాజకీయంగా ఎదగకుండా అనుచివేసే ధోరణిలో మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గంలో మరియు ఇతర నియోజకవర్గాలలో బీసీల పట్ల కక్షపూరితమైన చర్యలకు పాల్పడుతూ రాజకీయంగా ఎదగకుండా తనకు తొత్తులుగా పనిచేసే నాయకులకు పదవులు అప్పజెప్పుతున్నారని ఈ రెండు నియోజకవర్గాలలోని ముదిరాజులు బీసీ సామాజిక వర్గంలో అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం రాష్ట్రంలో ఏర్పడి దాదాపు సంవత్సరం కాలం పూర్తి అవుతున్న సందర్భంలో ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేశారు ఎప్పుడు చేస్తారో సంబంధిత ఉమ్మడి జిల్లా మంత్రి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు సమాధానం చెప్పే రోజులు దసరా పండుగ తర్వాత దాపురించక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు, దసరా పండుగ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంపై దండయాత్రకు టిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అనే పద్ధతిలో ఉద్యమాలు రాష్ట్రంలో తీవ్ర రూపం దాల్చడం ఖాయం, పదవుల విషయంలోనే కాదు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు గుర్తించకుండా అగ్రవర్ణాలకు చెందిన రేట్లు, దొరలు బీసీలను తమ కబంధ హస్తాలలో పెట్టుకోవడానికి ఏమి తెలవని అమాయకులకు పదవులు ఇచ్చి మళ్లీ అధికారంలోనికి రావడానికి కుట్ర చేసినప్పటికీ రాబోయే ఐదు సంవత్సరాల లోపల ఈ కొల్లాపూర్ నియోజక వర్గంలో రాజకీయ భూస్థాపితం చేయక తప్పదని ఇప్పటికే బీసీలు కంకణం కట్టుకుంటున్నట్లు తెలిసింది, రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా తమ బాధ్యతలను తమ కర్తవ్యాన్ని నిర్వహించకుండా శాఖలను విస్మరించి ఇతర శాఖల పైన రైతుబంధు రైతు భరోసా ఉంటే అంశాల పైన ప్రతి ఒక్క మంత్రి ఒక్కొక్కరు ఒక విధంగా మాట్లాడడం ఈ మంత్రివర్గంలో మంత్రిత్వ శాఖ ఉందా లేదా ఉంటే తమ శాఖను తమ పరిధిని ఎక్సైజ్ శాఖలో జరుగుతున్నటువంటి మోసాలు అవినీతి అక్రమాలు సంబంధిత మంత్రి ఎందుకు పట్టించుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, విద్యాశాఖ ,రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ, వివిధ శాఖల మంత్రులు తమ తమ పరిధి వదిలిపెట్టి ఇతర శాఖల పైన ఇతర వివరాల పైన జోక్యం చేసుకొని పూటకు ఒక మాట మాట్లాడి ప్రజలను మోసం చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు ఏ విధంగా ఉంటుందో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం రెండు నియోజకవర్గాలను బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు రాజకీయ నాయకులు అంటున్నారు, ఏమి జరుగుతుందో వేచి చూడాలి, కాంగ్రెస్ పార్టీ అంటేనే కుమ్ములాట కొట్లాట అనే విషయం ప్రజలు ఇప్పటికి చర్చించుకుంటున్నారు, కానీ నియంతగా వ్యవహరించి ఇతర జిల్లాల్లో జోక్యం చేసుకొని ఆ జిల్లాలోని ఎమ్మెల్యే కు తెలవకుండా పదవుల విషయంలో జోక్యం చేసుకుంటే ఇది కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికైనా ప్రమాదం అని వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతమంది తమ బాధను వెల్లడిస్తున్నారు, మొత్తమ్మీద రోజులు దగ్గర పడ్డట్లు రాష్ట్ర ప్రజలు కూడా సంవత్సరం కాలం పూర్తికాకముందే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గడ్డికాలం తప్పదని తెలుస్తుంది,

